RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 199 పేజీలు - 08 వెల - 02/- బుధవారం 11 జూన్ 2025

## మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

- దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే
- పన్ను చెల్లింపుదారుల్లో 127 శాతం పెరుగుదల
- భారత రక్షణ వ్యవస్థ సత్తా ప్రపంచ దేశాలకు తెలిసింది
- విజయవాడలో మీడియాతో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**అక్షరవేదం/విజయవాడ,జూన్10:** దేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ పాలనలో 2013.-14లో పేదరికం 29.17 శాతం ఉండగా, 2022.-23 నాటికి 11.28 శాతానికి తగ్గి ఏకంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో స్వర్ణయుగానికి అడుగులు పడి 11 ఏళ్లు పూర్తవుతోందని అన్నారు. 2014లో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ

మిగతావి 2లో

## ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్



- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్10:** తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుం టాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయం కు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల

మిగతావి 2లో



## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

**అక్షరవేదం/గజ్వేల్,జూన్10:** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి

మిగతావి 2లో

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




**అక్షరవేదం/హైదరాబాద్,జూన్10:** తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని

మిగతావి 2లో

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

- ఈ మేరకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్10:** హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయ పడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క

మిగతావి 2లో

## ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- హైదరాబాద్‌కు పేరు తెచ్చేలి బోనాల నిర్వహణ
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్10:** నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌ఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరు తున్నామన్నారు. భక్తులతో దురుసుగా

మిగతావి 2లో




## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

### పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమంలో పిసిసి చీఫ్



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్10:** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిరసన కాలర్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు- పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షాలు వ్యవహాహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారమే పరమావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవహారిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నార న్నారు. దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్టు- ఆయన తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు- వస్తాయని నమ్మబలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు- కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్య మంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్మె ంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయి ంచిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ– ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ– సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్10:** హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడ విట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రం లో కాంగ్రెస్ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరిం చారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## 14న గద్దర్ అవార్డుల వేడుక

**- ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక**

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్10:** జూన్ 14న గద్దర్ అవార్డుల వేడుకను అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోనుండడం పట్ల అవార్డుల విజేత లు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ–సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాట్లు– చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతు న్నారు. కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు– 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.




## ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు– తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు– తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ– సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు– తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు– సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు– జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు–.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు– కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు– సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు– కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

## మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలోని అన్ని రంగాల్లో సమాన అభివృద్ధికి బాటలు పడ్డాయని తెలిపారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన 11 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా విజయవాడలో మంగళవారం జరిగిన సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ 11 ఏళ్లలో మోడీ నేతృత్వంలో జరిగిన పురోగతి కారణంగా జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని పేర్కొన్నారు. **నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే...** ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను తీసుకొచ్చి రాష్ట్రాల సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారం అందించేందుకు సమగ్రమైన వ్యవస్థతో నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనేనని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో పన్నుల వ్యవస్థలో సంస్కరణల విషయంలో మోడీ ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. అందుకే 2014కు ముందు 32 శాతంగా ఉన్న రాష్ట్రాల పన్నుల వాటాను 42 శాతానికి పెంచిన ఘనత కేంద్రంలోని ఎన్డీయే సర్కారుదేనని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనంపై యుద్ధం ప్రకటించి, దీనిలో భాగంగా పెద్ద నోట్ల రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2014లో 6.91 కోట్ల మంది పన్ను చెల్లిస్తుండగా, 2024–.25 నాటికి ఈ సంఖ్య 15.66 కోట్లకు పెరగడంతో పాటు మంది పన్ను చెల్లిస్తున్న వారి సంఖ్య 127 శాతం పెరిగిందని వెల్లడించారు. పీఎం కిసాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.3.7 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 19వ విడత కిసాన్ సమ్మాన్ నిధి కింద 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్ల నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏకంగా 3,310 లక్షల టన్నులకు పెరిగిందని చెప్పారు. **ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తా చాటాం...** దేశ భద్రతకు మోడీ నేతృత్వంలో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు శత్రుదేశాలతో పాటు, ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తాను చాటిచెప్పే విధంగా అభివృద్ధి చెందామని వివరించారు. 2016లో ఉరి క్యాంప్‌పై ఉగ్రదాడి జరిగిన తర్వాత మన సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్ లోకి ప్రవేశించి సర్జికల్ స్ట్రయిక్స్ చేసి, పాక్‌కు ముచ్చెమటలు పట్టించిందని తెలిపారు. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా బాలాకోట్లో ఎయిర్ స్ట్రైక్ చేసి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన సంగతి వెల్లడించారు. **ఆయుష్మాన్ భారత్ పథకంలో నాణ్యమైన వైద్య సేవలు** ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశంలోని 50 కోట్ల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ 'ఆయుష్మాన్ భారత్' పథకం పరిధిలోకి తీసుకొచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ప్రధానమంత్రి సంకల్పించారని చెప్పారు. దేశంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు, మరుగుదొడ్లు నిర్మించేందుకు, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.95 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఆడపిల్లల సంఖ్యను పెంచి వారికి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో 'బేటీ బచావో–బేటీ పఢావో' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ఇంకా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు– ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ– అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు– సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు– చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు–బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ– ఏర్పాటు– చేశామని తెలిపారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు–బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిషత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు–బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

## రాహుల్ ఆశయాలను అనుసరిస్తున్న రేవంత్

**● ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్10:** కాంగ్రెస్ పార్టీలో హామీలు ఉండవని.. పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అలాగే రాహుల్ విధానాలకు అనుగుణంగా సిఎం రేవంత్ పనితీరు ఉందన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుని వెళు తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. హిమాయత్‌నగర్‌లో రూ.60లక్షలతో రోడ్డు పనులను దానం ప్రారంభించారు. అనంతరం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యం కల్పించారు. రాహుల్‌గాంధీ ఆశయాలను రేవంత్ ముందుకు తీసుకెళ్తున్నారని దానం చెప్పారు. జీహెచ్‌ఎంసీ నుంచి మంత్రి పదవి వస్తుందా అన్న ప్రశ్నకు ఇంకా సమయం ఉందని.. వేచి ఉండాలని సూచించారు. నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించినవారికి దానం అభినందనలు తెలిపారు.

## ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు– విడుదల చేసింద న్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు–న్నట్లు– మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభా కర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనా లు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేం దుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు– కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృ ద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వా దంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

## విపత్తు నిర్వహణ హైడ్రాకు అప్పగింత

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్10:** విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలం అత్యవసర బాధ్యతల అప్పగింతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. జీహెచ్‌ఎంసీ పరిధి మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను హైడ్రాకు అప్పగించినట్లు– చెప్పారు. హైదరాబాద్‌లో 300 ప్రాంతాల్లో వరద నీరు నిలుస్తోంది. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లపై గతంలో పర్యవేక్షణ ఉండేది కాదు. వరద నీరు.. చెరువులు, నాలాల్లోకి మళ్లించే వ్యవస్థ సరిగా లేదు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేశాం. ఈ ఏడాది వర్షాకాలంలో సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత



**అక్షరవేదం/భీమారం జూన్ 10:** భీమారం మండల కేంద్రం లోని కొత్తగూడెం శివారు ప్రాంతంలో మంగళ వారం ఉదయం వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో అనుమా నాస్పదంగా3 తచ్చాడు తున్న వ్యక్తిని పట్టుకుని విచారించగా అతడి పేరు ధరావత్ భద్రునాయక్ గ్రామం కొత్తూర్ అని తెలిపాడు. అతని వద్ద ఉన్న సంచిలో వెతకగా 100 ప్యాకెట్ల గుడుంబా లభించాయి. విచారించగా కొత్తూరు నుండి భీమారం అక్రమంగా గుడుంబాను తరలిస్తున్నట్లు ఒప్పు కున్నాడు. అతని వద్దనున్న గుడుంబా సీజ్ చేసి భద్రునాయక్ పై కేసు నమోదు చేయడం జరిగింది.శ్వేత, ఎస్ఐ భీమారం

# జైపూర్ పవర్ ప్లాంట్ డిజిఎం పర్సనల్‌గా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ బాబు



**అక్షర వేదం/జైపూర్ జూన్ 10:** ఇటివల సింగరేణి పర్సనల్ డిపార్టుమెంటు ఆఫీసర్ల బదిలిలలో రామగుండం-1 ఏరియా నుండి ఎస్టిపిపికి బదిలీ పై వచ్చిన డిజిఎం (పర్సనల్) శ్రీ డి. కిరణ్ బాబు ఎస్టిపిపి జిఎం (ఈ , ఎం) శ్రీనివాసులుని కలిసి రిపోర్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం శ్రీనివాసులు వారికి పుష్పగుచ్ఛం అందచేసి ఆహ్వానించారు. అలాగే డి. కిరణ్ బాబు ఎస్టిపిపి ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవిని, వివిధ విభాగాల అధికారులను కలిసారు. అనంతరం పర్సనల్ డిపార్ట్మెంట్ విభాగధిపతిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది వారికి పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా ఆహ్వానించారు. తదనంతరం పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బందిని పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , సీనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి , డిప్యూటి సూపరింటెండెంట్ చుక్కల శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ లు శశిధర్, శ్రీనిధి ,సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా నిమిషాంబిక దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు

**- పాల్గొన్న హైదరాబాద్ కంటెస్టెంట్ ఎంపీ మాధవి లత**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్, జూన్ 10:** మంగళవారం నాడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ జోన్ పెంటా రెడ్డి కాలనీలో గల శ్రీ నిమిషాంబిక అమ్మవారి బ్రహ్మోత్సవాలకి హైదరాబాద్ కంటెస్టెంట్ ఎంపీ కొంపెల్ల మాధవి లత ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీ నిమిషాంబిక అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. మేడ్చల్ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు పటోళ్ల విక్రమ్ రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శులు తుప్పత్ ఆనంద్, బజ్జురి శ్రీనివాస్, బోడుప్పల్ వెస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి భానుకుంట వేణు, అంజి రెడ్డి మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొని శ్రీ నిమిషాంబిక అమ్మవారి ఆశీర్వాదం పొందడం జరిగింది.



# ఎమ్మెల్యేని కలిసిన పట్టణ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘ నూతన కార్యవర్గం సభ్యులు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 10:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నేడు నూతనంగా ఎన్నికైన గద్వాల పట్టణ కల్లు గీత,పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,ని మర్యాద పూర్వకంగా కలిశారు.గద్వాల పట్టణ,కల్లు గీతా,పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పచ్చర్ల శ్రీధర్ గౌడ్, సభ్యులు వీరన్న గౌడ్,గోవర్ధన్ గౌడ్, రఘురాజ్ గౌడ్,కొంకల సీతారాములు గౌడ్,ఎస్.వి.ఎం శ్రీనివాస్ గౌడ్,లక్ష్మీ దేవమ్మా, రాఘవేంద్ర గౌడ్,సీతారాముల గౌడ్, ఎల్లా గౌడ్, ఎల్.ఐ.సి.శ్రీనివాస్ గౌడ్,ప్రభాకర్ గౌడ్,గిడ్డయ్య గౌడ్, ఆనంద్ గౌడ్,శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

- బి.ఆర్.ఎస్.పార్టీ యూత్ వింగ్ ఆధ్వర్యంలో

**ఎస్సీ,ఎస్టీ,కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేత**



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని,ఐ.డి.ఓ.సి కేంద్రంలో జరిగిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ సమావేశంలో,రాజోలి మండల గ్రామానికి చెందిన దళితుల,పై అక్రమ కేసులు నమోదు చేశారని,అమాయకులైన దళిత రైతుల,తో పాటు ఇతరులపై కేసులు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని బి.ఆర్.ఎస్.పార్టీ యూత్ వింగ్ నేతలు మంగళవారం ఎస్సీ,ఎస్టీ,కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దృష్టికి తీసుకువెళ్లారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని గ్రహించి రైతులు,వ్యతిరేకించారని, ఈ విషయం గమనించని కంపెనీ యాజమాన్యం బౌన్సర్లతో దాడి చేయించడం,అమానుషమైన చర్య అని,బీ.ఆర్.ఎస్.పార్టీ,యూత్ వింగ్ నాయకులు కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కేసులను పునః పరిశీలించి అమాయకమైన రైతుల,పై పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా చొరవ తీసుకోవాలని వారు కమిషన్ చైర్మన్ కు,సభ్యులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం కమిషన్ చైర్మన్ సభ్యుల,ను శాలువా కప్పి,బోకేతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.యువజన విభాగం నాయకులు,బీ.సీ.శ్రీనివాసులు మల్లికార్జున,బోయ సత్యం,చిన్న యాదవ్,అంజి,గట్టన్న,అనిల్, బి.ఆర్.ఎస్.వి.తుప్పత్రాల వీరేష్ సోషల్ మీడియా తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వ్యాపారవేత్తల కోసం డైనమిక్ కలెక్టివ్ ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 10 (అక్షర వేదం) :** మహిళల మార్గదర్శక సమూహం అయిన దేవి(డీఈడబ్ల్యూఐ-డైనమిక్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఉమెన్ ఇన్నోవేటర్స్) తమ లోగోను మంగళవారం నగరంలో ఆవిష్కరించినట్లు సలహాదారులు మడిపడిగె రాజు, వైస్ చైర్‌పర్సన్ డా.కళ్యాణి గుడుగుంట్ల, వ్యవస్థాపకులు డా.సౌమ్య కొల్లి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ డా.నీలిమ వేముల చేత స్థాపించబడిన ఈ సంస్థ, ఎపెక్స్ చైర్‌పర్సన్ సత్యవతి ప్రసన్న మదిపడిగె(ఎంఎంఎన్-మీటింగ్ మిలియన్స్ నెట్‌వర్క్) మార్గదర్శకత్వంలో రూపు దిద్దుకుందన్నారు. వివిధ వృత్తిపరమైన, వ్యాపార నేపథ్యాల నుండి వచ్చిన మహిళలు కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి, వృద్ధి చెందడానికి ఒక బలమైన వేదికను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. వివిధ వృత్తుల నుండి వచ్చిన మహిళలందరికీ దేవి సభ్యత్వం అందుబాటులో ఉంటుందన్నారు. దేవి అధికారిక గ్రాండ్ లాంచ్ ప్రముఖుల సమక్షంలో జూన్ 27న 108 మంది వ్యవస్థాపక సభ్యుల సమావేశంలో జరుగుతుందన్నారు. ఆసక్తిగల మహిళలు ఫోన్ : 9885657619, 9393393633 నంబర్‌లలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# కానిస్టేబుల్,నుండీ హెడ్ కానిస్టేబుల్స్,గా పదోన్నతి పొందిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల/జూన్ 10:** జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ మనోపాడు,శాంతి నగర్ పోలీస్ స్టేషన్,లలో పనిచేస్తు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన,కె.చెన్న కేశవులు,ఎన్. వెంకప్ప,లను, జిల్లా ఎస్పీ.టి శ్రీనివాస రావు ఐపీఎస్ తన కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి పట్టీలను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పదోన్నతుల,తోనే పోలీసులకు గుర్తింపుతో పాటు, వీధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు.ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పని తీరు,కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్పీ ఆకాంక్షించారు.పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని,పెరిగిన బాధ్యతను క్రమ శిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శాంతి నగర్ సి.ఐ.టాటా బాబు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్రోల్మెంట్ కమిటీ సమావేశం విజయవంతం

**అక్షర వేదం/గట్టు/గద్వాల జూన్ 10:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రం,లో మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గట్టు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల,లో మండల విద్యాశాఖ అధికారి,వి.నల్లారెడ్డి అధ్యక్షతన,ఎం.పీ.డీ.వో.చెన్నయ్ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ కమిటీ సమావేశం,నిర్వహించడమైనది.ఇట్టి కార్యక్రమంలో,ఎం.ఈ.ఓ.వి నల్లా రెడ్డి మాట్లాడుతూ,బడి,ఈడు పిల్లలు అందరూ బడిలో,ఉండాలని అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించిన విద్యార్థులు అందరూ ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్ అయ్యే విధంగా అంగన్వాడీ టీచర్లు చొరవ తీసుకోవాలని,కోరారు.అదే విధంగా ప్రాథమిక పాఠశాలలో ఐదవ,తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ యు.పి.ఎస్.గాని,ఉన్నత పాఠశాలలో గాని ఆరవ తరగతిలో ప్రవేశం పొందేలా ప్రాథమిక పాఠశాలల హెడ్మాస్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని,ఎన్రోల్మెంట్ ను అంకెల రూపంలో నివేదిక అందజేయడం కాకుండా,విద్యార్థి పూర్తి వివరాలతో ప్రవేశ స్థితిని తెలియజేయాలని,మధ్యలో బడి మానేసిన విద్యార్థులు,ఓపెన్ టెన్త్,ఓపెన్,ఇంటర్ లాంటి సదావకాశాలను సద్వినియోగ పరచుకునేటట్లు అవగాహన పరచాలని సూచించడమైనది. ఎం.పీ.డీ.వో.చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులు సక్రమంగా ఉండేలా చూస్తానని,పదవ తరగతి ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలియజేస్తూ,ఈ విద్యా సంవత్సరంలో కూడా మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని అభిలషించారు.నీతి అయోగ్ జిల్లా కో,ఆర్డినేటర్ అఫ్జల్,మాట్లాడుతూ మండల అక్షరాస్యతను పెంచే విషయమై అన్ని ఎన్జీవోల సహాయ సహకారాలు పొందుతూ మండలాన్ని జిల్లాలో అగ్రస్థానంలో నిలబెట్టే విధంగా మనమందరం కృషి ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యకళ, ఆలూరు పి.ఎస్.హెచ్.ఎం.రామన్ గౌడ్,కే.జీ.బీ.వీ.ఎస్.ఓ.గుంటి గోపి లత,నరసింహులు గౌడ్,రాజు,సాగర్ రమేష్,అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అయిజ మునిసిపాలిటీ పరిధిలో నియంత్రణ పట్టీలను ఏర్పాటు చేయాలి




**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో,అయిజ మున్సిపాలిటీలోని ప్రధాన రహదారుల,పైన నియంత్రణ పట్టీల గురించి మున్సిపాలిటీ కమిషనర్ తో,మాట్లాడడం జరిగింది.వారి ఆదేశానుసారం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్,కి వినతి పత్రం అందజేయడం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ మరియు పరిసర గ్రామలలో పెరిగిన జనాభా దృష్ట్యా. అయిజ మున్సిపాలిటీకి వారి అవసరాల దృష్ట్యా,ప్రజలు చాలామంది వచ్చి వెళుంటారు. అయితే ఇందులో వాహనదారులు మితి,మీరిన వేగంతో వెళ్ళటం వలన తరచుగా ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి.ఇప్పటికే "నియంత్రణ పట్టీలు" లేక అయిజ చౌరస్తా బెస్ట్ బేకరీ,టీ సర్కిల్, కె.బి.ఎస్.బ్యాంకు,కొత్త బస్టాండ్ మరియు అంబేద్కర్ సర్కిల్ దగ్గర తరచుగా ప్రమాదాలు జరుగుతున్నవి.ఇందులో కొందరీ ప్రాణాలు కూడా పోవడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజల మేలు కొరకు అక్కడక్కడ "నియంత్రణ పట్టీలను"ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాము. అయిజ మున్సిపాలిటీలో,నియంత్రణ పట్టీలను" "45 రోజులలో"ఏర్పాటు చేయాలి. ఏర్పాటు చేయనట్లయితే "45 రోజుల తర్వాత" "500 మంది" ప్రజలతో కలిసి,రోడ్డు,పైకి వచ్చి ధర్నాలు చేపడతామని,అయిజ పట్టణ ప్రజల తరఫున మీకు విజ్ఞప్తి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్,కి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్,పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు,రఘు భీమన్న,బసన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వాద్ ఆటా బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ సినీనటి స్నేహ

**కరీంనగర్, జూన్ 10 (అక్షర వేదం) :** భారత దేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో నాణ్యత హామీని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్, అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. నాణ్యత హామీ? పేరుతో నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగ దారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామని అన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియ జేస్తుందన్నారు. గోధుమ పిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్, ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించ బడుతుందని చెప్పారు.



# ప్రైవేటు విద్యా సంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ శూన్యం

- ప్రైవేటు విద్యాసంస్థల్లో 25% పేద విద్యార్థులకు,సీట్లు ఉచిత అందించాలి
- పి.వై.ఎల్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.బీరెల్లి దానయ్య, హరీష్ కుమార్




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం సి.పి.ఐ.ఎం.ఎల్.న్యూ,డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యా సంవత్సరం,పునర్ ప్రారంభం కాక ముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ ముగించకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని అని ధ్వజమెత్తారు. ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను, మరియు విద్యార్థులు చదివే పుస్తకాల విషయంలో,తలకి మించిన బారాంగ అధిక పిజులు గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యా సంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేక పోతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.దీని,అంతర్యం ఏమిటో విద్యాశాఖ,అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు.ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం,సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం,గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం,ఫైర్ సేఫ్టీ లేకపోవడం,ప్రీ,ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి,లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం ఏమిటి అని వాపోయారు. అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీత భత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు,కల్పించి లక్షల రూపాయలు,డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్,చుప్,సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు.కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు,విద్యా సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్,సైతం స్పందించి ప్రైవేట్,విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాల,ను పర్యవేక్షించి ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ‘జనంసాక్షి’ ఎడిటర్‌పై కేసు

- ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దాడియే
- టియుడబ్ల్యూజే (ఐజెయు) ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్




**అక్షర వేదం/కోరుట్ల జూన్ 10:** జనం సాక్షి పత్రిక ఎడిటర్ మహ్మద్ ముజీబుల్ రెహమాన్ పై నమోదు చేసిన కేసు ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దా డిగా పరిగణించాల్సిందేనని ఆ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజెయు)ప్రింట్ మీడియా మెట్ పల్లి అ ధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మ హమ్మద్ అజీమ్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు అధ్యక్ష కార్యదర్శులు మంగ ళవారం ఓ పత్రిక ప్రకట నను విడుదల చేశారు.ఎవరికైనా వ్యతిరేకంగా వార్తలు రాస్తే ప్రెస్ కౌ న్సిల్ ఆఫ్ ఇండియాకు ఫి ర్యాదు చేయాలే కానీ అక్రమంగా కేసులు నమోదు చేయటం ఎంతవరకు సమంజ సమని వారు విమర్శించారు.పెద్ద ధన్వా డలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జ రిగిన నిరసన కార్యక్రమంలో రెహమాన్ లేనప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యం రెహ మాన్ పై ఫిర్యాదు చేయడం,దానికి రా జోలి పోలీసులు కేసు నమోదు చేయ డం కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమేనని,ప్రజా వ్యతిరేకతను జనం సాక్షి పత్రికలో ప్రచురించడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకనే ఇలాంటి చ ర్యలకు పాల్పడిందని వారు ఆరోపించా రు.జనం సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసు ను విరమించుకోకుంటే రాష్ట్ర స్థాయిలో ఉ ద్యమం చేపడతామని టీయూడబ్ల్యూజే (ఐజె యు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు హెచ్చరించారు.

# మంత్రి అడ్లూరిని సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

- రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ

**అక్షర వేదం/జగిత్యాల జూన్ 10:** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసి,మంత్రి హోదాలో మొదటిసారి జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలో బీ సీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య దర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వ ర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకు లు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘ నంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.బీసీ సంక్షేమ సం ఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,బీసీ వి ద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జాజాల ర మేష్ ,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపా ధ్యక్షు లు గుంటి గంగారం,జిల్లా కార్యని ర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యా దవ్,జగిత్యాల మండల అధ్యక్షుడు బందెల ,ఎండపల్లి మండల అధ్యక్షుడు పో లోజు శ్రీనివాస్, బీసీ నాయకులు రాపర్తి వినోద్,గట్ల శ్రీనివాస్ బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొం డ రోజా (న్యాయవాది), యూత్ కో-ఆర్డి నేటర్ హృషికేష్,బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొ న్నారు.



# సాగు భూములపై అటవీ శాఖ దౌర్జన్యాలు మానుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం (ఏఐకేస్) జిల్లా అధ్యక్షుడు సంకె రవి





**అక్షర వేదం/కోటపల్లి జూన్ 10:** రోజు రోజుకు రైతులపైన అటవీ శాఖ రౌడీయిజం పెరుగుతున్నది. రైతులపై ఫారెస్ట్ శాఖను ఉసిగొల్పి సంబరపడుతున్న బీజేపీ,మోడీ ప్రభుత్వం.వ్యవసాయానికి అడ్డు వస్తే పోరాటం తప్పదు. ఈ రోజు రొయ్యల పల్లి,అర్జున గుట్ట గ్రామాల్లో పర్యటన సంకె రవి తెలంగాణ రైతు సంఘం (ఏ ఐ కే స్) జిల్లా అధ్యక్షుడుతరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపైన అటవీశాఖ అధికారుల వేధింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి,అర్జున గుట్ట గ్రామాల్లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం ఏ ఐ కే స్ జిల్లా అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏండ్ల తరబడి వ్యవసాయం చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్న రైతుల పైన అటవీశాఖ అత్యుత్సాహాన్ని చూపిస్తు రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. కేంద్రంలోని బిజెపి,మోడీ ప్రభుత్వం అటవీ భూములంటు సాగు భూములపై ఆధారపడి జీవిస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడం, ట్రాక్టర్లను గుంజుకపోవడం, రైతులనుబలవంతంగా వెళ్లగొట్టి రైతుల పొట్ట కొట్టి ఆకలి చావులకు గురయ్యే విధంగా చేస్తున్నది.బీజేపీ,మోడీ ప్రభుత్వం ఇకనైనా తమ బుద్ధి మానుకొని భూమిపై ఆధారపడి జీవిస్తున్న వారిపై దౌర్జన్యాలు నిలిపి వేయాలని డిమాండ్ చేస్తున్నాము.వ్యవసాయ భూములను నిరుపేద రైతులు వ్యవసాయం చేసుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని,అటవీ అధికారుల చెర నుండి దేశానికి అన్నం పెట్టే రైతులను కాపాడాలని అన్నారు. ఈ సమావేశంలో మత్స్య కార్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోడంకి చందు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీ ఏ జి స్)జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం,గ్రామ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పైడిపల్లి సమ్మయ్య, రామటెంకి వెంకటి,రైతులు కావిరి రాజమల్లు, నాయకులు పర్శ వేణి శంకరయ్య,దుర్గం రవికుమార్, శనిగారపు లక్ష్మి,దుర్గం మొండక్క, దాదా మా బానయ్య, ముంజం పోషమల్లు, రావుల కోసం,కొండగొర్ల రోషం పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, ఉన్నత పదవులు దక్కుతాయి

- డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**అక్షర వేదం/వనపర్తి జూన్ 10:** టీ.పీ.సీ.సీ.నూతన ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య ముదిరాజ్,ను సన్మానించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య,కు ఇటీవల ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ కమిటీలను ప్రకటించారు.అందులో భాగంగా నందిమల్ల యాదయ్యకు,కాంగ్రెస్ పార్టీ టీ.పి.సి.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ను,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల.చిన్నా రెడ్డి,శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్,లో జరిగిన ఈ కార్యక్రమం,సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని యాదయ్య ముదిరాజ్,కు సూచించారు.అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, పెద్ద మందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్,శ్రీ రంగాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్,శ్రీ రంగాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్,సీనియర్ నాయకులు నందిమల్ల రాము, అబ్దుల్లా,సహదేవుడు,బాలరాజ్ , భాస్కర్,ద్వార పోగు విజయ్,ఎల్ల స్వామి,విజయ్ గౌడ్,పలువురు నాయకులు,పాల్గొన్నారు.

# నూతన రేషన్ డీలర్ల నియామకాలపై,జాప్యం ఎందుకు...?

- స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



**అక్షర వేదం/వనపర్తి ప్రతినిధి జూన్ 10:** నేడు వనపర్తి పట్టణంలో,వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్,స్వతంత్ర ఎమ్మెల్యే,అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ,వనపర్తి జిల్లా,లో రేషన్ షాప్ డీలర్ల నియమకానీ జీవో,యమ్,స్ నెంబర్ 20,సి.ఏ.ఎఫ్.మరియు,సి.ఎస్.డిపార్ట్మెంట్ ద్వారా 17/05/2023 నోటిఫికేషన్ ప్రకారం,జిల్లా,లోని 12 నూతన చౌక ధర దుకాణాలకు రేషన్,డీలర్ల నియామకాలపై నోటిఫికేషన్ జారీ చేశారని.కానీ ఇప్పటి వరకు వాటిని భర్తీ చేయక పోవడాని గల కారణాలు,ఏమిటి అని ప్రశ్నార్థకం,గా ఉందని తెలిపారు.అర్హత కలిగిన వారు అప్లయ్ చేసుకొని అడిగితే త్వరలో భర్తీ చేస్తామని రిటర్న్ పరీక్ష ఆధారంగా ఎంపిక నిర్వహిస్తామని తెలుపుతూనే సంవత్సరాలు గడుస్తుందని బాధితులు వాపోతున్నారు.అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుస్తుంది.వనపర్తి డివిజన్ మరియు మండలాల,లో మొత్తం 12,రేషన్ దుకాణాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది.ప్రకటన వెలువడిన 15 రోజులో,తహసిల్దార్,అర్జీలను తీసుకోవాలని,వీటిలో రిజర్వేషన్ ప్రదీపాదికన డీలర్ల,ఎంపిక చెయ్యాల్సిన అధికారులు మరి ఎందుకు నియామకాలు చెయ్యలేక పోయారు.తక్షణమే 2023 రేషన్ నోటిఫికేషన్,పై స్పష్టత ఇవ్వాలనీ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాని,ఉన్నత అధికారులను కోరుతున్నామని తెలిపారు.



# అదిలాబాద్ గిరిజనులకు స్టేట్ కాజ్ విద్యార్థుల నుంచి సేవా కార్యక్రమాలు

**హైదరాబాద్, జూన్ 10 (అక్షర వేదం) :** హైదరాబాద్‌కు చెందిన స్టేట్ కాజ్ విజెఐటి, ఎంవిఎస్ఆర్ విద్యార్థుల బృందం మొలాల గుట్ట, కొలాం గూడ గ్రామాల్లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించింది.భాగంగా పురుగు మందుల పిచికారి యంత్రం, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు పోషకాహార కిట్లు, 12 సౌరదీపాలు అందించబడ్డాయి. అదనంగా మొలాల గుట్టలో గిరిజనుల హస్తకళలకు శాశ్వత షెడ్ నిర్మించబడింది. ఈ ప్రాజెక్టులను కారింగుల ప్రణయ్ అన్నయ్య మార్గదర్శకత్వంలో, స్టేట్ కాజ్ విజెఐటీ డివిజనల్ ప్రెసిడెంట్ నేహల్, ఎంవిఎస్ఆర్ డివిజనల్ ప్రెసిడెంట్ హేతల్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

# మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్‌కు సన్మానం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 10:** ఇటీవల మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌర వాధ్యక్షులుగా ఎన్నికైన మాసుల ప్రవీణ్ ను గోల్ హనుమాన్ ము న్నూరు కాపు పటెల్స్ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సం గు గంగాధర్ శాలువతో సన్మానించారు.కార్యక్రమంలో సంఘ సభ్య లు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులకు సన్మానం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 20:** గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటెల్స్ సంక్షేమ సంఘం నూతన అధ్యకులు గా ఎన్నికైన సంగు గం గాధర్ ,ఉపాధ్యక్షులుగా వొల్లడపు లింబాద్రి ,పుప్పాల ఆత్మరాం, కోశా ధికారిగా బొడ్ల రాజేందర్,లను సం ఘ సభ్యులందరు కలిసిఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్య క్షుడు సంగు గంగాధర్ మాట్లాడు తూ ఆయనను ఏకగ్రీవంగా ఎన్ను కున్న సంఘ సభ్యులందరికీ ఆయ న కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు

# వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 10:** దేవాదాయ ధర్మాదాయ శాఖ వె ల్లుల్ల గ్రామము మెట్ పల్లి మండలం జగి త్యాల జిల్లా ఎల్లమ్మ దేవాలయంలోదే వాదాయ శాఖ ఆధీనంలో మంగళవారం వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదా యము 68,117 వచ్చింది.మరియు అ మ్మ వారి హుండీలు లెక్కించగా వచ్చిన ఆదాయము 14770 మరియు ,82887 రూపాయలు మరియు మిశ్రమ వెండి 10 గ్రాములు అమెరికా 9 డాలర్స్ వచ్చిన ది. దేవాదాయ శాఖ జ గిత్యాల డివిజనల్ పరిశీలకులు ఎం.రా జ మొగిలి పర్యవేక్షణలో వివిధ ఆల యాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ్ ,మేత గంగ వ్వ,నర్స వ్వ,పాల్గొన్నారు,మరియు మె ట్ ప ల్లి పోలీస్ శాఖ భక్తులకు ప్రయాణి కులకు ట్రాఫిక్ సమస్య రాకుండా పర్యవే క్షణ చేసినారు.అమ్మవారికి మొక్కులు చె ల్లించుకోవడం కోసం అధిక సంఖ్యలో భ క్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు భక్తులకు ఏలాంటి ఇబ్బంది లే కుండా దేవాలయ నిర్వాహణ చేయ నైనది అని దేవాలయ కార్యనిర్వహణ అ ధికారి కే.కాంత రెడ్డి తెలిపినారు.





# ఎర్రాపూర్ తండాలో బడి బాట

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 10:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా ప్రభుత్వ పాఠ శాల ఆధ్వర్యంలో బడి బాట లో భాగంగా డబ్బ సమీపంలో ఉన్న గ్రామం ఎర్రా పూర్ తండా లో బడి బాట నిర్వహించడం జరిగింది. డ బ్బ ప్రభుత్వ పాఠశాల లో ఇంగ్లీష్ మీడియం 1 నుండి 8 వ తరగతి వ రకు ఉందని డబ్బ ప్రభుత్వ పాఠశా ల లో చేరిన వారికీ ఉచితంగా పా ఠ్య పుస్తకాలు,మినిరల్ వాటర్, టై, బెల్టులు, ఫ్రీ యూనిఫామ్ లు, మ ధ్యాహ్నం భోజనం అన్ని ఫ్రీ గా లభి స్తాయని ఎర్రా పూర్ తండా వారిని డబ్బ ప్రభుత్వ పాఠశాల లో చేరా లని కోరారు.ఈ కార్యక్రమం లో డ బ్బ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు తనుగుల రమేష్, మంద లోజు అశోక్,అల్లకట్టు సత్యనారా యణ,చిలుముల రాజేష్,వేముల నర్సయ్య,ఆడెపు నరేష్,అల్లాడి హరి ప్రసాద్,బొల్లు శంకర్‌లు పాల్గొన్నారు

# చౌక ధరల దుకాణాలని తనిఖీ చేసిన అధికారులు



**అక్షర వేదం/కాటారం, జూన్ 10:** నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం కాటారం మండలం లోని గారెపల్లి, ధన్వాడ గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్ధవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు, కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం మరియు పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా మరియు సమర్ధవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు**

**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 10 :** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జూన్ పద్నాల్గవ తారీఖున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి.హెచ్. రమేష్ బాబు తెలిపారు. మంగళవారం పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదరహిత జీవితాలను గడిపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల్లో రాజీపడితే ఇరువర్గాలకు మంచిదని అన్నారు. పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఏ. నాగరాజు , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, శ్రీ ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల , జిల్లా అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ , డి.ఎస్.పి సంపత్ రావు , సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**• చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్**

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 10:** జోగులాంబ గద్వాల నియోజకవర్గం,లో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ,నిధి చెక్కులను,జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు.మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,గద్వాల పట్టణానికి చెందిన జమ్మిచేడు సుంకన్న 32,000, శేరెల్లీవీధి తాహేర బేగం11,000 మల్దకల్ మండలం విఠలపురం సబిత 20,000 కుర్తిర్వాల్ చెరువు తిమ్మిలమ్మ 21,500 గద్వాల మండలం చెనుగోనిపల్లి బజారన్న 60,000,బీరెల్లి సవారమ్మ 33,000,ధరూర్ మండల గుడ్డెందొడ్డి శివన్న 60,000, మహేశ్వరమ్మ 11,500 ఓబులోనిపల్లి పరుశరాముడు 22,500 గట్టు మండలం హిందువాసి శంకరమ్మ 37,000 బింగిదొడ్డి తాండ దయాకర్ నాయక్ 66,000,మిట్టదొడ్డి



సంకటి తిమ్మక్క14,000,మొత్తం 13 మంది లబ్దిదారులకు 3,88,500,మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సరితమ్మ,మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు.ప్రాణా పాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం,రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యం,విద్యకు సిఎం పెద్దపీట వేస్తున్నారని,రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు అని కొనియాడారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం,రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకో వచ్చునని ఈ సందర్భంగా సరితమ్మ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డి.ఆర్.శ్రీధర్ వెంకటస్వామి గౌడ్,మహ్మద్ ఇసాక్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పటేల్ శ్రీనివాసులు గౌస్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి పాతపాలెం ఆనంద్ గౌడ్,బాలకృష్ణ నాయుడు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# లంబాడీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

**• కాంగ్రెస్ పార్టీ హఠావో బంజారా బచావో**

**• గుగులోత్ నరసింహ నాయక్ ఎస్సీ , ఎస్టీ, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**

**అక్షర వేదం/హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి,మేడిపల్లి, జూన్ 10:** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న లంబాడీ సామాజిక వర్గాన్ని మంత్రి వర్గంలో స్థానము కల్పించకపోవడం లంబాడీలను అవమానించడమే.. లంబాడీలను కాంగ్రెస్ పార్టీ చాలా చిన్న చూపు చూస్తుందని మండిపడ్డపడ్డారు ఈరోజు గిరిజనులకు లంబాడి సామాజిక వర్గానికి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యంగా సమైక్య ఆంధ్రలో తెలంగాణ ప్రజలకు ఏరకంగా అయితే ద్వితీయ శ్రేణి పౌరులు గా చూశారో ఈ రోజు కాంగ్రెసు పాలనలో రేవంత్ రెడ్డి లంబాడీ సామజిక వర్గాన్ని తృతీయా శ్రేణి పౌరులుగా చూస్తున్నారు, ..ముఖ్యంగా లంబాడీల ఓట్లు తోనే లంబాడీల భిక్ష తో ముఖ్యమంత్రి సీటు ఎక్కి లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం దారుణమని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు ఈరోజు లంబాడీలను ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత లంబాడీలను తృతీయ శ్రేణిగా పౌరులుగా చూస్తా ఉన్నారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న లంబాడి సామాజిక వర్గాన్ని ఈరోజు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం లంబాడీలకు అవమానం చేసినట్లే కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లంబాడి సామాజిక వర్గానికి చెందినటువంటి ఎమ్మెల్యేలు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేసి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి రావాలని హెచ్చరిస్తా ఉన్నాం రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్నటువంటి లంబాడి సామాజికవర్గాన్ని మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం లంబాడి సామాజిక వర్గాన్ని అవమానం చేసినట్టే, డిప్యూటీ స్పీకర్ పదవీ చేతికి ఆరో వేళ్ళు లాంటిది గిరిజనులకు మంత్రి పదవి భిక్ష కాది అది హక్కు..ఈ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుని అందరూ సమానమనే సామజిక న్యాయం కాంగ్రెస్ తో సాధ్యమని చెప్పి తెలంగాణ లో అత్యదిక జనాభా ఉన్న లంబాడీలకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీకి గిరిజన సమాజం లంబాడి సమాజం ప్రశ్నిస్తుంది, అందుకే కాంగ్రెస్ పార్టీ హటావో లంబాడీలను బచావో కాంగ్రెస్ పార్టీ హటావో బంజారా బచావో రేవంత్ రెడ్డి హటావ్ బంజారా జాతి బచావో నినాదంతో భవిష్యత్తు కాలంలో కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఎంపీ లు ఎం.ఎల్.సి మరియు ఇతర పార్టీ పదవులకు తమ పదవులకు రాజీనామా చేసి బయటికి రావాలని హెచ్చరించారు, రాజీనామా చేయకపోతే తాండాలలో తండా పొలిమేరలో కూడా దాటనివ్వమని హెచ్చరిస్తా ఉన్నాం. మిమ్మల్ని తాండ నుంచి గిరిజన సమాజం నుంచి బహిష్కరణ గురి చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తా ఉన్నాం.గిరిజన ప్రజల పైన ప్రేమ ఉంటే ఆ పార్టీ



పదవులకు వెంటనే రాజీనామా చేయాలి ఎమ్మెల్యేలకు కార్పొరేషన్ చైర్మన్ లకు ఎమ్మెల్సీ పదవీకి ఎంపీ పదవులకు రాజీనామా చేసి గిరిజన సమాజంలోకి ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటున్నాం, మీరు రాజీనామా చేయకపోతే మిమ్మల్ని కచ్చితంగా ప్రజాక్షేత్రంలో బొంద పెడుతాం అని హెచ్చరిస్తున్నాం, గిరిజనులు ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకొస్తే తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు అనేక ఇబ్బందులు కల్పిస్తూ అవమానాల గురిచేస్తూ ఎక్కడ చూసినా గిరిజనుల పైన దాడులు గిరిజన భూములు లాక్కోవడం గిరిజనుల పైన అత్యాచారం చేయడం గిరిజన రైతులను జిల్లాలో పెట్టడం గిరిజన ఉద్యోగులపై కక్ష సాధింపు చేయడం గిరిజన నిరుద్యోగులను జైల్లో పెట్టడం ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ కుట్రలను గిరిజన సమాజం ఇప్పటికైనా అర్థం చేసుకున్నది.. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న రెండు సార్లు లంబాడీల కు మంత్రి పదవులు ఇచ్చి లంబాడీలకు పెద్ద పీట వేశారని చెప్పారు.. ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడీల ఆస్తులను కొల్లగొట్టి ప్రశ్నించే బంజారా బిడ్డలను, బంజారా రైతులను, బంజారా ఉద్యోగులను, బంజారా నిరుద్యోగ యువతకు జైల్లో పెడుతూ గిరిజన డిక్లరేషన్ ఇదే అని హుకుం జారీ చేసినట్లు ఉంది.. దీనిపై కచ్చితంగా బంజారా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

# ప్రధాని మోడీకి పోస్ట్ కార్డులు పంపిణీ బీసి మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని వినతి

**అక్షర వేదం/మంచిర్యాల జూన్ 10:** మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో బీసి మండల కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి. ఆధ్వర్యంలో ప్రధాన మోడీకి పోస్ట్ కార్డులు పంపిస్తు నాయకులు మాట్లాడుతూ 1978లో అప్పటి జనాభా కు ప్రభుత్వం బీసీలకు న్యాయం చేకూర్చాలని ఉద్దేశంతో బీసి మండల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. 1978లో కమిషన్ వేస్తే 1980 లో 40 అంశాలతో కూడిన నివేదిక ఇవ్వడం జరిగింది. అని వేదిక ఇచ్చి 40 సంవత్సరాలు దాటుతున్న ఒక్క అంశం మినహా విగత సిఫారసులు ఒకటి అమలు చేసిన దాఖలాలు లేకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నాం. ఇప్పటికైనా మండల కమిషన్ బి సి సిఫారసుల పై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి శాఖ పూరి భీమ్ సెన్, చేలిమల అంజన్న, వేముల అశోక్, కీర్తి, బిక్షపతి, అంకం సతీష్, చేనవేణి శంకర్, గగ్గూరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



# సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహా విద్యాలయంలో రక్తదాన శిబిరం

**• మానవత్వాన్ని చాటుకున్న ఫ్యాకల్టీ, విద్యార్థులు..**

**అక్షర వేదం,హైదరాబాద్:** తార్నాక...సరోజినీ నాయుడు వనిత ఫార్మసి మహా విద్యాలయంలో జూన్ 14 వరల్డ్ బ్లడ్ డొనేషన్ డే ను పురస్కరించుకొని మంగళవారం రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ డొనేషన్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపును డాక్టర్ బి ప్రభ శంకర్, ప్రొఫెసర్ ఎస్ శ్రీను నాయక్, శ్రీ జై నాయుడు, సెక్రటరీ బి హనుమంతరావు, డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.విద్యార్థులు ఫ్యాకల్టీ స్టాఫ్ నాన్ టీచింగ్ సిబ్బంది బ్లెడ్ ను డొనేట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తహీనత గాయం చికిత్స ఇతర వైద్య పరిస్థితిలలో బాధపడుతున్న రోగులకు చికిత్స చేయడంలో రక్తదానం చాలా ముఖ్యమన్నారు. రక్తదానం చేయడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని, అంతేకాకుండా ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చు అని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా రక్తదానం చేయాలని కోరారు. అంతకుముందు వరల్డ్ బ్లెడ్ డొనేషన్ డే ను పురస్కరించుకొని సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహా విద్యాలయ విద్యార్థులు కళాశాల నుండి తార్నాక చౌరస్తా మీదుగా విజయపురి కాలనీ వరకు రక్తదాన ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ చేపట్టారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టి మమత,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి హారిక, శ్రీధర్, డాక్టర్ ఉష ధరణి, తాళ్లపల్లి ధనలక్ష్మి తో పాటు ఫ్యాకల్టీ, ఉద్యోగులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ బక్కి.వెంకటయ్య





**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి/జూన్ 10:** జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ,ఎస్టీల,పై దాడుల నివారణకు ప్రతీ నెల,చివర పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి.వెంకటయ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్,ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,జిల్లా ఎస్పీ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు,రెవెన్యూ అధికారులు, ఎస్సీ,ఎస్టీ,అభివృద్ధి,సంక్షేమ శాఖల అధికారులు,కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి,భూ సమస్యలు,ఎస్సీ, ఎస్టీలు,ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు,ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితలపై అణిచివేత,అసమానత్వం అట్రాసిటీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కమిషన్ నిరంతరం పనిచేస్తోందని ఛైర్మన్ వెల్లడించారు. జిల్లాలో పెండింగ్,గా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు, చొరవ చూపాలన్నారు.అన్ని రకాల పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రెండు గ్లాస్,ల పద్దతి, కుల వివక్ష ఉన్నందున విచారం వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టీ,లపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు.అందుకు ఎస్ఐలు,తహసీల్దార్లు సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రత్యేకంగా రాయపురం గ్రామంలో వివక్ష ఎక్కువగా ఉన్నందున ఆర్డీఓ,డీఎస్పీ,లు చొరవ చూపి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం,రాజీవ్ యువ,వికాసం పథకాలలో ఎస్సీ,ఎస్టీ,కోటా పూర్తి స్థాయిలో ఖచ్చితంగా అమలు పరచాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా వారికే కేటాయించాలని,నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎథనాల్ ఫ్యాక్టరీ ఘటనపై నివేదికను కమిషన్‌కు సమర్పించాలని,ఎవరికీ అన్యాయం జరగకూడదని ఆదేశించారు.ఎస్సి,ఎస్టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కులాంతర వివాహాలు,అంబేద్కర్ విద్యా తదితర పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు.జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ,డి.వి.యం.సి వెంటనే ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ,ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం,నష్ట పరిహారం చెల్లింపులు,రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలు వంటి జిల్లా ప్రొఫైల్‌ను కలెక్టర్ వివరించారు.జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు 85 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కులాంతర వివాహాల క్రింద మొత్తం 59 దరఖాస్తులు అందగా,6 జంటలకు రూ.15 లక్షల ప్రోత్సాహకాన్ని అందించామని తెలిపారు.నిధులు వచ్చిన వెంటనే మిగతా వారికి ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం,పథకం క్రింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ,ఎస్టి కోటా ప్రకారం మంజూరు చేయాలని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో వసతి గృహాల నిర్వహణ,విద్యా,వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ,ఎస్సీ,ఎస్టీ,ల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా ఎస్పీ.శ్రీనివాస రావు మాట్లాడుతూ సెప్టెంబరు 2023 నుండి ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 62 ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా,వాటిలో 19 కేసులు విచారణలో ఉన్నాయని,మిగతా కేసులకు చార్జ్‌షీట్ వేసినట్లు తెలిపారు.ఈ కేసుల్లో ఒకటిలో నిందితులకు శిక్ష విధించబడినట్టు పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో 32 కేసులకు సంబంధించి రూ.38.75 లక్షల నష్టపరిహారం బాధితులకు చెల్లించినట్లు తెలిపారు. విచారణలో ఉన్న కేసులన్నింటిపై నెలలోపే పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను సేకరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగ్ రావు,కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ,నీలా దేవి,రాంబాబు నాయక్,రెణికుంట్ల ప్రవీణ్,ఆర్డిఓ అలివేలు,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రమేష్ బాబు, డిఎస్పీ మొగలయ్య,జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు,కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఇందిరమ్మ ఇళ్ల,పట్టాల పంపిణీ కార్యక్రమం

- హాజరు కానున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**అక్షర వేదం/వనపర్తి/ప్రతినిధి జూన్ 10:** పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కార్యక్రమానికి సంబంధించి,11/06/25, బుధవారం నాడు వనపర్తి మున్సిపాలిటీ,వనపర్తి మండలం గోపాల్పేట,రేవల్లి,ఏదుల మండలా,లకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం.10:30 వనపర్తి మున్సిపాలిటీ మరియు వనపర్తి మండలం లబ్ధిదారులకు వనపర్తి పట్టణం,లోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్,లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుంది.మధ్యాహ్నం 2 గంటలకు గోపాల్ పేట,మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,గోపాల్ పేట మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టలను పంపిణీ చేస్తారు.మధ్యాహ్నం 3,గంటలకు రేవల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రేవల్లి మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు,ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తారు.సాయంత్రం 4,గంటలకు ఏదుల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏదుల మండల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేయనున్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,గృహ నిర్మాణశాఖ జిల్లా అధికారులు,పాల్గొనడం జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమానికి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా గ్రంథాలయా అధ్యక్షులు గోవర్ధన్ సాగర్ పీ.సి.సి.సభ్యులు శంకర్ ప్రసాద్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,సింగిల్ విండో అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మన్లు,వైస్ ఛైర్మన్లు,మాజీ పట్టణ కౌన్సిలర్లు,ఆయా మండలాల,ఎస్సీ ఎస్టీ,బీసీ,మైనార్టీ సంఘాల అధ్యక్షులు,సభ్యులు,మహిళా అధ్యక్షురాలు,సోషల్ మీడియా కో,ఆర్డినేటర్ మహిళా సంఘం సభ్యురాలు,రైతు సంఘం నాయకులు ఎన్.ఎస్.యు.ఐ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వనపర్తి,ద్యారపోగు వెంకటేష్,టి.పి.సి.సి.వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో,ఆర్డినేటర్.

## శ్రీను బాబు సేవలకు గుర్తింపు



**అక్షరం వేదం/మంథని:జూన్10:** తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు యువ నాయకులు శ్రీను బాబు కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రోజున సూరయ్యపల్లి రోడ్ వద్ద భారీ బాణాసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు నిర్వహించారు. శ్రీను బాబు నియామకానికి సహకరించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,మల్లికార్జున కార్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,శ్రీధర్ బాబుకు,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,కె సీ వేణుగోపాల్ కు తెలంగాణ రాష్ట్ర నాయకత్వానికి సూరయ్యపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## జాజులతోనే బీసీ వాదం ఢిల్లీకి..

- బీసీల కోసం నిరంతరం పోరాటం..
- బీసీ కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్ చారి..



**అక్షర వేదం,హైదరాబాద్:** బీసీ వాదం ఎజెండాతోనే జాజుల శ్రీనివాస్ గౌడ్ 30 సంవత్సరాలుగా బీసీల కోసం బీసీ సమస్యలు రిజర్వేషన్లు పై గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతున్నారని బిసి కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. 136 బీసీ కుల సంఘాలు 70 కోట్ల బీసీ సమాజం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థి కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ హాస్పిటల్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుందారం గణేష్ చారి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మనిషి తన జీవితంలోని ముఖ్యమైన రోజులను మర్చిపోకుండా సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. సమాజం నుండి అన్ని రకాలుగా పొందుతూ అభివృద్ధి చెందుతున్నప్పుడు ఆ సమాజానికి తిరిగి ఏదో రూపకంలో సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, మాదేశి రాజేందర్, చంద్రం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాపర్తికి పూర్వ వైభవం మరో విద్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు జారీ

- దిన దినాభివృద్ధి దిశలో వనపర్తి నియోజకవర్గం





**అక్షర వేదం/వనపర్తి/ప్రతినిధి:** అర్బన్ రెసిడెన్షియల్,పాఠశాల నిర్మాణానికి, రూ.3,కోట్ల,50,లక్షలం మంజూరు.వనపర్తి ఎమ్మెల్యే,తూడి మేఘారెడ్డి నిరంతర కృషి పట్టుదల వలన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యాపర్తిగా వనపర్తి నియోజకవర్గం పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. ఇప్పటికే 200,కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి నేడు టెండర్ ప్రక్రియ కొనసాగుతోంది.నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా "అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల"నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.50 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు జారీ చేసింది.వనపర్తి నడి బొడ్డున ఉన్న బాలుర ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాలకు అధునాతన హంగులతో నూతన భవన నిర్మాణాలు చేపట్టింది. వసతి గృహాలలో,హాస్టల్ ఉండి విద్యను అభ్యసించే విద్యార్థులకు 40,శాతం డైట్ చార్జీలను,పెంచి వారి ఇబ్బందులను తొలగించి విద్యార్థుల విద్యాభివృద్ధికి,ఎంతో తోడ్పాటును అందిస్తోంది.నూతన మండలాలలో నూతనంగా కేజీబీవీ పాఠశాలలను ఏర్పాటు చేసి బాలిక విద్యాభివృద్ధికి బాసటగా నిలిచింది పాఠశాల ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు,యూనిఫామ్,లు పంపిణీ చేసి సర్వం సిద్ధంగా ఉంచింది.పదేళ్ల పాలనలో నిర్వీర్యమైన విద్యా వ్యవస్థ నేడు మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది అనడంలో అతిశయోక్తి లేదు.అని కొనియాడారు.ద్యారపోగు వెంకటేష్ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో,ఆర్డినేటర్.



## వాచ్ మెన్ కుటుంబానికి ఆర్థిక సాయం

- సహకార సంఘం బ్యాంకు సిబ్బంది

**అక్షర వేదం/మహాదేవ్ పూర్, జూన్ 10 :** మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాదేవపూర్ బ్యాంకులో నైట్ వాచ్ మెన్ గా పని చేస్తున్న, తుంగల లస్మన్న ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా సహకార సంఘం బ్యాంకు నుంచి 15000/- వేల రూపాయలు చైర్మెన్, డైరెక్టర్లు, బ్యాంక్ సిబ్బంది కలిసి వారి కుటుంబానికి సహాయం చేయడం జరిగింది.తుంగల లస్మన్న మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతితో రేపటి దశ దిన కర్మకు మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి తన స్వంతంగా 5000/-వేల రూపాయలు, 25 కిలోల బియ్యం వారి కుటుంబానికి సహాయం అందించారు. పాల్గొన్న సహకార సంఘం డైరెక్టర్లు చీర్ల తిరుపతి రెడ్డి చిటికేసి సరిత శ్రీనివాస్ ఎమ్ డి ఇబ్రహీం దాసరి సమ్మన్న, పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడార్ల నాగరాజు,బాస్కర వెంకట రమణ, ఎమ్ డి ఆటో లడ్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి ఉండగా ప్రైవేటు దండగ: ఎంఈఓ రవీందర్ రెడ్డి

**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 10:** మండలం యామాన్ పల్లి, నిమ్మగూడెం గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి ఎం. రవీందర్ రెడ్డి పాఠశాలల కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను గ్రామీణ ప్రాంత విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. మండల గ్రామాల ప్రజలు విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకే పంపించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి. రమేష్, జి. పాపయ్య, ఉపాధ్యాయులు ఏ. తిరుపతి, సంపత్, రవీందర్, మల్లేష్, భాగ్యలక్ష్మి, అరుణ, ప్రమోద, స్వాతి, కిరణ్ కుమార్, స్థానిక గ్రామస్తులు పంగ సంపత్, తదితరులు పాల్గొన్నారు.





# బడిబాట కరపత్రం ఆవిష్కరణ

**- విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి**

అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 10 : మండలంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నిమ్మగూడెం నందు ప్రధానోపాధ్యాయులు జి.పాపయ్య ఆధ్వర్యంలో మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి, సమక్షంలో బడిబాట కర పత్రం ఆవిష్కరణ చేశారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పట్ల గ్రామంలోని తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని చెప్పారు.ప్రవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలని అన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల నిమ్మగూడెం యందు ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో ఉచిత విద్య బోధన జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. తరువాత బడిబాట నమోదు రిజిస్టర్ పరిశీలించారు. ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



అక్షర వేదం/వనపర్తి: ఖిల్లా ఘనపూర్ మండలం, అంతాయిపల్లి గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుకెందర్ రెడ్డి తండ్రిగారైన కీ““ శే రాంరెడ్డి శనివారం గుండె పోటు మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖిల్లా ఘనపూర్ మండలం, వెంకటాంపల్లి గ్రామానికి చెందిన కీ శే చిలుక నారాయణ అనారోగ్యంతో మరణించారు ఇట్టి విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. మాజీఎంపీపీ కృష్ణ నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి సామ్యా నాయక్, బాలిశ్వర్ రెడ్డి , నరసింహులు గౌడ్ , జితేందర్ రెడ్డి,నరేందర్ గౌడ్, దేవరశెట్టి సురేందర్,గోపాల్, మహేష్,మాజీ సర్పంచ్ అరుణా సురేందర్ గ్రామ అధ్యక్షులు అంజిరెడ్డి మహేష్ దామోదర్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలీ

అక్షర వేదం/మంథని:జూన్ 10: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం మంథనిలో సర్వమత ప్రార్ధనలో భాగంగా మంథని పట్టణంలోని బేతేలు సర్వమత ప్రార్ధనల మందిరంలో మంథని డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి అధ్యక్షతన ప్రార్ధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మొదటగా జుమ్మా మసీదులో ప్రార్ధనలు చేసిన అనంతరం బేతేలు చర్చి పాస్టర్ నత నీయల్ తో కలిసి ప్రార్ధనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం,మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య,ముత్తారం మండలం అధ్యక్షులు బండారి సుధాకర్,కమాన్పూర్ మండలం అధ్యక్షులు దాసరి రామస్వామి,మంథని మండల కోశాధికారి నామని ప్రదీప్ మంథని మండల ఉపాధ్యక్షులు కండెల సమ్మయ్య, జామా మసీద్ మంథని అధ్యక్షులు ఎండి ఫయాజ్, ఉపాధ్యక్షులు కాజా నాసర్, ఉద్యమకారులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ప్రార్ధనలు చేశారు..




# మారుపేర్ల బాధితుల జీవితాలతో ఆడుకోవద్దు..

**● సింగరేణిలో మారుపేర్ల మార్పుకు అంగీకారం తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఐఎన్టియుసికి కృతజ్ఞతలు..**



అక్షరవేదం/గోదావరిఖని: జూన్10: సింగరేణిలో ప్రస్తుతం కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధానమైన మారుపేర్ల సమస్య, గత కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న కార్మికుల ఎదురుచూపు ముందడుగు దిశగా మారడం కార్మికుల్లో ఆనందం నెలకొంది. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని కలిసి కార్మికుల కష్టాలను తెలియజేస్తూ ముఖ్యంగా మారుపేరుల సమస్య పరిష్కరించాలని డిప్యూటీ సీఎంని కోరగా తక్షణమే వారి సమస్యను పరిష్కరించి వారికి ఉద్యోగ అవకాశం కల్పిద్దామని హామీ ఇవ్వడం జరిగింది. దీంతో సింగరేణి 11 ఏరియా కోల్ బెల్ట్ మారుపేరుల కార్మికుల పిల్లలు ఐఎన్టీయూసీ జనక్ ప్రసాద్ కి గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సమస్యను మీరు ఇలాగే కంకణం కట్టుకొని సమస్యకు పరిష్కారం ఎలాంటి న్యాయ సమస్యలు లేకుండా వన్ టైం సెటిల్మెంట్ కింద ఉద్యోగ అవకాశం కోసం మారుపేర్ల సమస్యతో విజిలెన్స్ లో పెండింగ్ లో ఉన్న కార్మికుల పిల్లలందరికీ ఉద్యోగ అవకాశం కల్పించాలని కార్మికుల పిల్లలు కోరారు. ఈ కార్యక్రమంలో లక్క శ్రావణ్ గౌడ్, వంగ సంతోష్, పార్థపల్లి హరీష్, పొన్నం వెంకటేష్, ఈర్ల రాజయ్య, ఇంజంపల్లి ఓం ప్రకాష్, అరుణ్, మోత్కూరి రవికుమార్, పుట్ట సత్యం, డిష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు

**● నేషనల్ స్థాయి,సందరాళ్ళ పోటీలో,గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన ఎన్.హెచ్.పీ.ఎస్.జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**



అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 10: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం నందు,నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా,జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ నేషనల్ స్థాయి సందరాళ్ళ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కుంచిక నర్సింహులు 20వేలు,రెండవ బహుమతి మాలబాద్ రాము 12వేలు,మూడవ మరియు నాలుగవ బహుమతులను బలిగేర హనుమంతు,తుమ్మలచెర్వు మైబు,వానపల్లె రవి,మలియా బాద్ నిజం,గుంజపల్లి అంజి,ఐదుగురికి అందజేశారు.అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను,జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ కటింగ్ చేశారు.అనంతరం వివిధ మండలాలు,గ్రామాల అధ్యక్షులు,జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,వీరితో పాటు ప్రత్యేక అతిథులు గట్టు తిమ్మప్ప,రవి కుమార్,గణేష్ మరియు జిల్లా నాయకుల,వామన్ పల్లి రంగస్వామి,జమ్మన్న,గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# భీమా కార్మికుల భరోసాకు భద్రత: అరుణశ్రీ





అక్షరవేదం/గోదావరిఖని: జూన్10: కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఎన్టిపిసి కాకతీయ కళ్యాణ మండపంలో ఇన్సూరెన్స్ మేళా నిర్వహించి నగర పాలక సంస్థ లో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. నగర పాలక సంస్థ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు ఎప్పుడు దృష్టికి తీసుకువచ్చినా పరిష్కరిస్తామని అన్నారు. దురదృష్టవశాత్తు దుర్ఘటన జరిగి కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా బీమా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్క కార్మికునికి బీమా రక్షణ ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకాలను ఉపయోగించుకునేందుకు ఈ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మేళాలో ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం అందజేస్తే భీమా పథకంలో లబ్దిదారుగా చేరడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను బ్యాంక్ అధికారుల సహకారంతో నగర పాలక సంస్థ చేస్తుందని అన్నారు. అటల్ పెన్షన్ యోజన పథకం కూడా పదవీ విరమణ తరువాత ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే ప్రజల సంక్షేమం కొరకు నగరంలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా నిర్వహించాల్సిన భాధ్యత కార్మికులు తీసుకోవాలని అన్నారు. కార్మికుల నుండి బీమా పథకంలో చేరడానికి అవసరమైన డాక్యుమెంట్ లను సేకరించారు. కొందరికి అప్పటికప్పుడే ఇన్స్యూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటస్వామి, సూపరిండెంట్ పి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మగ్రి శంకర స్వామి, సాయి, శానిటర్ ఇన్స్పెక్టర్లు ఎల్ కుమారస్వామి, డి కిరణ్, లీడ్ డిస్టిక్ మేనేజర్ పెద్దపెల్లి వెంకటేష్ , రీజినల్ మేనేజర్ రవీందర్ సింగ్ రామకృష్ణ, ఎస్ బి ఐ మేనేజర్ నవీన్ కుమార్, బ్యాంకు సిబ్బంది తో పాటు అన్ని విభాగాల మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారత మాటల్లో కాదు.. చేతల్లో చేసి చూపిస్తాం...

**కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చుతాం**

**అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి**

**'సీత' యాప్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**




అక్షర వేదం/హైదరాబాద్: రాష్ట్రంలో మహిళా సాధికారతను మాటల్లో కాదు, చేతల్లో చేసి చూపిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని, ఇప్పటికే ఆ దిశగా ప్రయాణం మొదలు పెట్టామని వివరించారు. సోమవారం హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హెూటల్ లో 'షీ జాబ్స్' ఆధ్వర్యంలో రూపొందించిన 'సీత( – షీ ఈజ్ ది హీరో ఆల్వేస్)' యాప్ ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. 'కుటుంబాల్లో తమ హక్కులను మహిళలు స్వేచ్ఛగా వినియోగించుకుని నిర్ణయాలు తీసుకోగలిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతంది. ఆ దిశగా ఇంటి నుంచే మొదటి అడుగు పడాలి. కేంద్ర గణాంకాల శాఖ 'భారత్ లో పురుషులు, మహిళలు – 2024' పేరిట విడుదల చేసిన నివేదిక ప్రకారం తెలంగాణలో కుటుంబ నిర్ణయాల్లో గ్రామీణ ప్రాంతాల్లో 86 శాతం, పట్టణాల్లో 89 శాతం మంది మహిళలు భాగస్వామ్యమవుతున్నారు. ఇవి అంకెలు కావు... మహిళా సాధికారతను సాకారం చేసేందుకు అడుగులు వేస్తున్న తెలంగాణ విజయగాథ ఇది' అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 'తెలంగాణ సమాజానికి మహిళలే పునాది. విద్య, ఉపాధి, నాయకత్వం, నిర్ణయాత్మక స్థానాల్లో ఎలాంటి వివక్ష లేకుండా మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. మేం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభిస్తున్న ప్రతి పథకాన్ని మహిళల పేర్లపైనే ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కోటి మంది తెలంగాణ ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతోనే 'ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025'కు శ్రీకారం చుట్టాం. 17 రకాల వ్యాపారాలను గుర్తించి వారిని పారిశ్రామికవేత్తలుగా మారేలా ప్రోత్సహిస్తున్నాం' అని చెప్పారు. 'మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఎస్ హెచ్ జీల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. మహిళల పేర్లపైనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా.. వాటికి వారినే యజమానులుగా మార్చే గొప్ప ప్రయత్నానికి శ్రీకారం చుట్టాం. స్కూల్ యూనిఫాం కుట్టు పనులతో మహిళా సంఘాలకు ఏటా రూ.80 కోట్ల మేర లబ్ధి చేకూరుతుంది. ప్రభుత్వ కార్యాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నాం. తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. 31 జిల్లాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల ప్రారంభానికి చమురు సంస్థలతో ఒప్పందం చేసుకున్నాం' అని రాష్ట్రంలో మహిళా సాధికారతకు ప్రభుత్వం తరఫున తీసుకున్న చర్యలను వివరించారు. '16 నెలల్లో 60వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. ఏడాదిన్నర కాలంలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చాం. ఫలితంగా ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభించాయి. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. పదేళ్లలో గాడి తప్పిన విద్యా వ్యవస్థ ముఖచిత్రాన్ని మార్చాలనే సంకల్పంతో రూ.11600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాన్ని చేపడుతున్నాం' అని అన్నారు. 'సీత' యాప్ నైపుణ్య మహిళల ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేస్తున్న గ్రామీణ మహిళలకు ఇది గొప్ప మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. ప్రముఖ సినీనటి శ్రీలీలా, ప్రముఖ డైరెక్టర్ హరీష్ శంకర్, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి, షీ జాబ్స్ నిర్వాహకురాలు స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## నందనం గ్రామ బడుగు యాదగిరికి సీఎంఆర్ఎఫ్ 60 వేల చెక్కు అందచేత

**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన బడుగు యాదగిరికి ఇంటి దగ్గర కాంగ్రెసు పార్టీ నాయకులు భువనగిరి ఆదర్శ రైతుల మండల అధ్యక్షుడు మొలుగు లక్ష్మయ్య అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన రేవంత్ రెడ్డి సర్కార్లో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కు పేద ప్రజలకు ఎంతో సహాయపడుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కడమంచి సాయిలు, అందే రాములు, రచ్చ సత్తయ్య, బడుగు శ్రీశైలం, బొద్దుల సిద్దేశ్వర్, కళ్లెం రాములు, చేగురి ఈశ్వరయ్య,పోలేపాక మల్లేష్, పాల్గొన్నారు.

## ఘనంగా ఎత్తరి గణేష్ జన్మదిన వేడుకలు



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున దళిత బహుజన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య,సీనియర్ జర్నలిస్టు మొగులయ్య, నాయకులు బోట్ల శ్రీనివాస్, వంగపల్లి సాయి,బోట్ల కృష్ణ, నల్ల జహంగీర్, వంగపల్లి శ్రీకాంత్, వంగపల్లి సురేష్, కొల్లూరి రాజు,బోట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన ఎలక్షన్ సీఈఓ



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 10:** యాదాద్రి కలెక్టర్ కార్యాలయంలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ను మంగళవారం రోజున పరిశీలించిన ఎలక్షన్ సీఈఓ.

## పాపన్నపేటలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేత



**అక్షర వేదం/పాపన్నపేట జూన్ 10:** మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నాడు 62 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పత్రాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి నయీమ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, బొల్లి మల్లయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు గౌస్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, నిటలక్షప్ప, ఖలీమ్,నరేందర్ గౌడ్,లక్ష్మణ్, విట్టల్, చోటు, వినేష్, దోమకొండ కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కార్మిక శాఖ కమిషనర్‌కు సమాచార కమిషన్ నోటీసులు


TELANGANA INFORMATION COMMISSION

NOTICE

BY ORDER

SECTION HEAD

**అక్షర వేదం/మంథని:జూన్ 10:** సమాచార హక్కు చట్టం కింద తగు సమాచారం ఇవ్వని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర నూతన సమాచార కమిషన్ నోటీసులు ఇస్తూ ఈనెల 12న స్వయంగా విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా మంథని కార్మిక శాఖ కార్యాలయంలో అప్పటి సహాయ కార్మిక శాఖ అధికారినిపై పలు ఆరోపణలు చేస్తూ జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు 2021లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ తరువాత ఇట్టి విషయంపై పలు విచారణలు, నివేదికలతో అధికారులు కాలయాపన చేయడం జరిగింది.దీనిపై ఇచ్చిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యల నివేదిక ప్రతులు ఏటీఆర్ ఇవ్వాలని రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో 30-10-2021 లో సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేయగా సకాలంలో తగు సమాచారం ఇవ్వనందున 5-01-2022 రోజున అప్పీల్ చేయడం జరిగింది.కాగా దీనిపై అసంపూర్తి సమాచారం ఇచ్చిన సదరు అధికారులపై రాష్ట్ర సమాచార కమిషన్ కు అప్పీల్ చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో గత 3 ఏండ్లుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార కమిషనర్ల నియామకం చేయనందున ఇన్ని రోజులు పెండింగ్ ఉన్న ఇట్టి కేసును ఇటీవల నూతనంగా నియామకం పొందిన రాష్ట్ర సమాచార కమిషన్ స్పందించి ఇట్టి కేసులో రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం దరఖాస్తు దారుకు ఈనెల 12 గురువారం రోజున స్వయంగా కమిషన్ కార్యాలయం లో హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. మూడు ఏండ్ల తర్వాత స్పందించిన రాష్ట్ర సమాచార కమిషన్ నూతన కమిషనర్ కు ఆర్ టి ఐ ఆక్టీవిస్ట్,న్యాయవాది సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేసారు.

## బోడుప్పల్‌లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి మేడిపల్లి, బోడుప్పల్,జూన్ 10:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ 13వ, డివిజన్ లో చేపట్టిన ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి. భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు వారితో పాటు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,కమిషనర్ శైలజ, కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములు మాజీ కార్పొరేటర్లు దానగాళ్ల అనిత యాదగిరి,చీరాల నర్సింహా, కొత్త చందర్ గౌడ్, సుమన్ నాయక్, బొమ్మక్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న శివకృష్ణ

- సన్మానం చేసిన పోలీస్ ఇన్స్పెక్టర్ వై.సుధాకర్ రెడ్డి, సిబ్బంది

**అక్షర వేదం/కాజీపేట మే 11:** కాజీపేట లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసి శుక్రవారం ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన వెళుతున్న శివకృష్ణను వరంగల్ కమిషనరేట్ ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. సుదీర్ఘకాలం ఎస్సైగా పనిచేసిన శివ కృష్ణ సేవలు స్లాగనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసిన వారిని ప్రజలు గుర్తిస్తారని అదేవిధంగా శివకృష్ణ ఎస్ఐ గా పనిచేసి నిరూపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాజీపేట టౌన్ సిఐ వై. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సై శివకృష్ణ సుదీర్ఘ కాలం పని చేసి మచ్చలేని అధికారిగా పేరు పేరు తెచ్చుకున్నారని సిబ్బంది తో కలుపుగోలుగా ఉంటూ ప్రజల్లో కలిసిపోయి పని చేశారని శివకృష్ణ ఎక్కడ పని చేసిన మంచి పేరు సంపాదించాలని ఇన్స్పెక్టర్ గా మంచి పేరు ప్రతిష్టలు గడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్, ఏఎస్ఐ శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, పురుగు మందులపై విక్రయాలపై సమాచారం ఇవ్వండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**అక్షర వేదం/హనుమకొండ, జూన్ 10:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు.ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చాంద్ సార్

- తెలంగాణ ఉద్యమకారుడు గాదె మధు(హోం గార్డ్) మృతి చాలా బాధాకరం
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్





**అక్షర వేదం/రామన్నపేట జూన్ 10:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన గాదె మధు గుండెపోటుతోమృతి చెందడం చాలా బాధాకరం తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు కెసిఆర్తెలంగాణ జేఏసీ ఏ పిలుపు ఇచ్చిన గాదె మధు ముందుండి పోరాటం చేసేవారు అని వృత్తిరీత్యా తాను హోంగార్డు విధులు నిర్వహిస్తున్న నాడు ఉన్న ఏపీ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులపై ఉస్మానియా విద్యార్థులపై జరుగుతున్న లాటి చార్జీలను చూసి చలించిపోయి తనకు తెలంగాణ ముఖ్యమని ఉద్యోగస్తులతో రామన్నపేట నుంచి చర్లపల్లి వరకు అన్ని రకాల ఉద్యోగస్తులను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి ప్రతి పోరాటం ముందుండి చేసేవారు అని అదేవిధంగా గ్రామంలోని యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రాణం పోయినా సరే విద్యను మరువకూడదని ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలు పొందాలని ప్రతిరోజు తన స్నేహితులకు గ్రామస్తులతో తోటి ఉద్యమకారులతో చర్చించేవారు ఇంత మంచి మనస్తత్వం ఉన్న గారే మధు యొక్క అకాల మరణం చాలా బాధాకరమని వారి కుటుంబాన్ని విధి రోడ్డున పడేయడం చాలా బాధాకరమైన విషయం అని తెలిపినారు అనంతరం గాదె మధు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన కుటుంబంలో ఉన్న చిన్న పిల్లలను దగ్గరకు తీసుకొని కండ్ల నిండా కన్నీళ్లు తెచ్చుకొని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ చాంద్ సార్మానవత్వం చాటుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినారు తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరినారుఈ కార్యక్రమంలో గంగాపురం యాదయ్య ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ సిపిఐ జిల్లా నాయకులు ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉద్యమ నాయకులు ఎండి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- ప్రొఫెసర్ జె,భార్గవి,డాక్టర్ వై అర్చన కారుణి



**అక్షర వేదం/నెక్కొండ జూన్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జె.భార్గవి మరియు డా. వై. అర్చన కారుణి, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నాగారం గ్రామం నెక్కొండ మండలం లో నిర్వహించారు. కాగా శాస్త్రవేత్తలు రైతులని ఉద్దేశించి 6 అంశాలపైన మాట్లాడారు. వాటిలో ముఖ్యంగా యూరియా ని తగ్గించి వాడడం తద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవడం అవసరం మేరకు సిఫారసు చేసిన రసాయన పురుగుమందులను వినియోగించడం, ద్వారా నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు.విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేసిన అనంతరం రసీదును భద్రపరచుకోవాలని తెలిపారు నీటిని ఆదా చేసే యాజమాన్య పద్ధతుల పైన సూక్ష్మ బిందు సేద్యం వరిలో ,ఆరుతడి పద్ధతి మరియు ఇతర పద్ధతుల గురించి వివరించారు పంట మార్పిడి చేసి నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు. పప్పు జాతి పంటలతో పంట మార్పిడి చేయడం. వలన యూరియా వినియోగాన్ని తగ్గించవచ్చు, అని తెలిపారు.రైతులు పంట పొలాల లో గట్లపైన ఖాళీ స్థలంలో చెట్లను పెంచి అదనపు ఆదాయాన్ని పొందడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.అఖిల్, రైతులు, విద్యార్థులు హిమబిందు మరియు తరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల ఇంటి కళకు సహకారం: పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

**అక్షర వేదం/నెక్కొండ జూన్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని,పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. పిట్ట కాయల్ బోడు తండ, సీతారాంపురం,గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే గేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సూర్య భానోత్, వీరన్న,భీమన్న, కొండల్ రెడ్డి,జక్కుల రాజు,కోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

